ప్రజాశక్తి
మంగళవారం 6 ఆగస్టు 2024 | 5 | శ్రీకాకుళం



కాశీబుగ్గ డిఎస్‌పి బాధ్యతల స్వీకరణ



ప్రజాశక్తి - పలాస

కాశీబుగ్గ డిఎస్‌పిగా పి.శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అమరావతిలోని పోలీసు కేంద్ర కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఆయన వచ్చారు. గతంలో కాశీబుగ్గ ఎస్‌ఐ, సిఐగా కూడా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. డిఎస్‌పికి డివిజన్‌కు చెందిన సిఐలు, ఎస్‌ఐలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వేధింపులపై నిరసన గళం

- జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన స్కీమ్‌వర్కర్లు
- కలెక్టరేట్ వద్ద ఆందోళన
- తొలగింపులు ఆపకుంటే ఆందోళన ఉధృతం
- డిఆర్‌ఒకు వినపత్రం అందజేత



కలెక్టరేట్ వద్ద బైఠాయించి నిరసన తెలుపుతున్న స్కీమ్‌వర్కర్లు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

రాజకీయ వేధింపులపై స్కీమ్‌వర్కర్లు నిరసన గళం వినిపించారు. ఉద్యోగాల నుంచి తొలగింపులు మానుకోవాలని, వేధింపులు ఆపాలని నిరసిస్తూ కలెక్టరేట్ వద్ద సోమవారం చేపట్టిన ఆందోళనా కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. తొలుత ఆర్ అండ్ బి అతిథిగృహం నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని అక్కడ బైఠాయించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, తొలగింపులు ఆపాలంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఒకవైపు వర్షం పడుతున్నా నిరసనను కొనసాగించారు. అనంతరం జెడ్‌పిలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలుచోట్ల వేధింపులకు గురవుతున్న అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం, కార్మికులు, ఆశావర్కర్ల వివరాలతో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.అప్పారావుకు వినతిపత్రం అందించారు.

తొలగింపులు ఆపకుంటే ఆందోళన ఉధృతం

స్కీమ్‌వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపకుంటే పోరాటం ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి హెచ్చరించారు. కలెక్టరేట్ వద్ద చేపట్టిన ఆందోళనా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. స్కీమ్‌వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని, అక్రమంగా తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ, ఆశా, విఒఎలు (వెలుగు), ఫీల్డ్ అసిస్టెంట్లు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, స్కూల్ స్వీపర్లు తదితర కార్మికులపై గ్రామాల్లో రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని, రాజకీయ కక్షలతో అక్రమంగా తొలగిస్తున్నారని అన్నారు.

వేధింపులు అరికట్టాలి

కక్షసాధింపు చర్యలు ఉండవని, దౌర్జన్యాలు ఉండవని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారని గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో మాత్రం నాయకులు కార్మికులను వేధింపులకు గురిచేసి, వారంతట వారే వెళ్లిపోయేలా చేస్తున్నారని చెప్పారు. సంతబొమ్మాళి మండలంలోని గద్దెలపాడులో అంగన్‌వాడీ టీచర్, ఆయా, ఆశా, విఒఎ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులను తొలగిస్తామని, ఒక్కో ఉద్యోగానికి రూ.50 వేల నుంచి రూ.1.90 లక్షలకు వేలం పాట పెట్టారని చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పటివరకు మీరు ఉద్యోగాలు చేశారు, ఇప్పుడు తమ వాళ్లు చేస్తారని కొన్నిచోట్ల నాయకులు వాదనలు చేస్తున్నారని తెలిపారు. స్కీమ్‌వర్కర్లకు సర్వీస్ నిబంధనలు, పని గంటలు, విధి విధానాలు ఉన్నాయన్న విషయం గుర్తించాలన్నారు. ప్రజలకు పలు సేవలు అందించాల్సింది ప్రభుత్వ యంత్రాంగమేనని, ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఈ యంత్రాంగం ద్వారానే ప్రజా పాలన అందుతుందని చెప్పారు. చిరుద్యోగులను బెదిరించడం, బలవంతాన రాజీనామాలు చేయించడం వంటి సంఘటనలతో కొందరు ఆత్మహత్యే దిక్కు అంటూ భోరున విలపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర వేతనాలతో బతుకీడుస్తున్న చిరుద్యోగులకు ఈమాత్రం ఉపాధి కూడా పోతే జీవించడమే కష్టమవుతుందన్నారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా తీసుకోవడం లేదన్నారు. ధర్నా అనంతరం స్కీమ్‌వర్కర్లపై రాజకీయ వేధింపులు అరికట్టాలని, అక్రమంగా తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ డిఆర్‌ఒ అప్పారావుకు వినతిపత్రం అందించారు.

కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అల్లు మహాలక్ష్మి ఎన్.గణపతి, ఎన్.వి.రమణ, కె.సూరయ్య, సిఐటియు నగర కన్వీనర్ ఆర్.ప్రకాష్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కళ్యాణి, డి.సుధ, పి.లతాదేవి, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.ధనలక్ష్మి, జి.అమరావతి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి బి.ఉత్తర, విఒఎల సంఘం నాయకులు డి.జోగారావు, గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ నాయకులు బి.శ్రీరామ్‌రెడ్డి, సిర్ల ప్రసాద్, కె.సుజాత తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురం ఆయకట్టుకు నీరు ఇవ్వాలి

'మీకోసం'లో రైతుల వినతి 172 వినతులు స్వీకరణ


వినతులు స్వీకరిస్తున్న డిఆర్‌ఒ అప్పారావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా, సాగునీరందక ఇంతవరకు నారాయణపురం ఆనకట్ట కుడి కాలువ ఆయకట్టు రైతులు నాట్లు వేసుకోలేదని, నీరందించాలని ఎచ్చెర్ల, పొందూరు మండలాలకు చెందిన పలు గ్రామాల రైతులు కోరారు. నారాయణపురం ఆనకట్ట కుడి కాలువ శివారు గ్రామాలైన కొత్తపేట, ముద్దాడ, పొన్నాడ కొంగరాం, ధర్మవరం, బొంతలకోడూరు, భగీరథపురం గ్రామాల ఆయకట్టుకు సాగునీరు సకాలంలో అందక సాగుకు నోచుకోలేకపోతున్నామని ముద్దాడ శంకర్, వైస్ ఎంపిపి బెండు రామారావు, సీనియర్ నాయకులు బొడ్డేపల్లి సుధాకర్, నేతింటి నీలమప్పడు, కన్నప్పడు, అల్లు సూర్యనారాయణ, నక్క వైకుంఠం, తదితరులు జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసంలో వినతిపత్రం అందజేశారు. ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ ఎం.అప్పారావు, జెడ్‌పి డిప్యూటీ సిఇఒ ఆర్.వెంకట్రామన్, సమగ్ర శిక్ష ఎపిసి ఆర్.జయప్రకాష్ వినతులు స్వీకరించారు. జిల్లావ్యాప్తంగా వ్యక్తిగత, సామాజిక అవసరాలు పరిష్కరించాలని కోరుతూ 172 వినతులు వచ్చాయి. ఎచ్చెర్ల మండలం పొన్నాడ పంచాయతీ వెంకన్నగారిపేట వద్ద ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి శివారు గ్రామాలకు సాగునీటి కష్టాలు తీర్చాలని పొన్నాడ సర్పంచ్ వినతిపత్రం అందజేశారు. పలాస -కాశీబుగ్గ పట్టణ పరిధిలో గడచిన కాలంలో పెద్దఎత్తున భూఆక్రమణలు చోటుచేసుకున్నాయని, వాటిపై సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజాహక్కుల పరిరక్షణ వేదిక ప్రతినిధి బి.వైకుంఠరావు వినతిపత్రం అందజేశారు. ఎచ్చెర్ల మండలం దుప్పలవలస రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 97/9, 10,11లో ఉన్న చెరువును పెయ్యాలవానిపేటకు చెందిన దుంగ సుదర్శనరావు, సరస్వతి ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఎచ్చెర్ల ఎంపిపి మొదలవలస చిరంజీవి ఫిర్యాదు చేశారు. మైనింగ్ అనుమతుల్లేకుండా ప్రైమరీ స్కూల్ నిర్మాణం కోసం ఎచ్చెర్ల మండలం నారాయణపురం రెవెన్యూ గ్రామం సర్వే నంబరు 15/2, 34లో దుంగ సుదర్శనరావు, సరస్వతి అక్రమ మైనింగ్ చేసి గ్రావెల్ తరలిస్తున్నారని, అదే గ్రామం సర్వే నంబరు 15/2,3,4లో గాడు రామారావు, చౌదరి బాబ్జీ 20 ఎకరాల్లో అక్రమంగా మైనింగ్ చేసి సహజ వనరులను దోపిడీ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. కొత్తూరు మండలం పాడలి, దుగ్గుపురం నిర్వాసిత కాలనీల్లో పాముల బెడద ఎక్కువగా ఉందని, కాలనీల్లో ముళ్లపొదలు తొలగించేలా గ్రామ పంచాయతీ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. శ్రీకాకుళం మండలం సింగుపురంలో ప్రభుత్వ భూములు అక్రమణకు గురవుతున్నాయని, రెవెన్యూ సిబ్బంది అండతోనే వీటిని ఆక్రమించుకుంటున్నారని గ్రామానికి చెందిన గొండు రామారావు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో డిసిహెచ్‌ఎస్ రాజ్యలక్ష్మి, వైద్యారోగ్యశాఖ, డిఆర్‌డిఎ, డ్వామా, విద్యాశాఖ, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వయనాడ్ బాధితులకు విరాళాల సేకరణ



విరాళాలను సేకరిస్తున్న ప్రజాశక్తి సిబ్బంది

ప్రజాశక్తి - శ్రీకాకుళం

కేరళ రాష్ట్రం వయనాడ్‌లోని జల ప్రళయ విషాద ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు, నిరాశ్రయులకు సాయం అందించేందుకు ప్రజాశక్తి దినపత్రిక సిబ్బంది విరాళాలు సేకరించారు. ఎచ్చెర్ల మండలం కుశాలపురం పంచాయతీలో సోమవారం నిధి సేకరణ చేపట్టారు. ప్రజలు స్వచ్ఛందంగా స్పందించి తమకు తోచిన సాయం అందించారు. గంటన్నర వ్యవధిలోనే రూ.6,360 విరాళంగా వచ్చింది. కార్యక్రమంలో శ్రీకాకుళం మేనేజర్ పి.కామినాయుడు, డెస్క్ ఇన్‌ఛార్జి జి లక్ష్మణరావు, స్టాఫ్ రిపోర్టర్ టి.భీమారావు, ఎడివిటి ఇన్‌ఛార్జి టి.బుజ్జిబాబు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


సోంపేట : విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

సోంపేట : మండలంలోని మామిడిపల్లి పంచాయతీ పరిధిలో సిపిఎం ఆధ్వర్యాన విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ తిరిగి రూ.13 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని పార్టీ రాష్ట్ర కమిటీకి అందజేయనున్నట్లు నాయకులు తెప్పల పాపారావు, టి.రామారావు, కర్రి సింహాచలం తెలిపారు.

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగ పాలన

మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం


మాట్లాడుతున్న తమ్మినేని సీతారాం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగ పాలన సాగుతోందని మాజీ స్పీకర్, వైసిపి సీనియర్ నాయకులు తమ్మినేని సీతారాం విమర్శించారు. నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమర్థవంతమైన పరిపాలన అందిస్తారని నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే గత 50 రోజుల్లో రాష్ట్రంలో ఎక్కడ చూసినా హత్యలు, దౌర్జన్యాలు, దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపీకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తాను గతంలో చంద్రబాబు కేబినెట్‌లో పనిచేశానని, ఇలాంటివి ఎప్పుడూ లేవన్నారు. ఆంధ్రప్రదేశ్ అంటే అరాచక పాలన, ఆటవిక రాజ్యానికి బ్రాండ్ అన్నట్లుగా మార్చారని ధ్వజమెత్తారు. మరోవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రాలంటూ ప్రజలను మభ్యపెట్టి పూర్తిస్థాయి బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టలేదని విమర్శించారు. ఏడు నెలల ఓటాన్ అకౌంట్‌కు వెళ్లడం దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసగించడానికే బడ్జెట్‌కు ఎగనామం పెట్టారని విమర్శించారు.

సూపర్ సిక్స్ పథకాల అమలు ఊసే లేకుండా పోయిందన్నారు. తల్లికి వందనం ఈ ఏడాదికి సున్నం కొట్టారని దుయ్యబట్టారు. రైతుభరోసా, ఫీజు రీయింబర్స్‌మెంట్, మత్స్యకార భరోసా, నిరుద్యోగ భృతి ఇతర పథకాలకు ఇప్పటివరకు అతీగతీ లేదన్నారు. వాటిపై ప్రజలు నిలదీస్తారని ఇప్పుడు శ్వేతపత్రాల పేరిట తప్పుడు పత్రాలు విడుదల చేస్తున్నారని విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం వైసిపి ప్రభుత్వం చేస్తే, దాన్ని రద్దు చేసి తీర్మానం పంపించారని తెలిపారు. రీ సర్వే చేసిన భూములకు ప్రపంచబ్యాంకు నుంచి డబ్బులు వస్తాయని తెలుసుకుని చంద్రబాబు ఇప్పుడు యూ టర్న్ తీసుకుంటున్నారని విమర్శించారు. భూముల విషయంలో చంద్రబాబు చేస్తున్నది అబద్ధాలు, అవాస్తవాలు అని ధ్వజమెత్తారు. చుక్కల, ఇనాం, అసైన్డ్ భూములపై సాగు చేసిన వారికి హక్కులు కల్పించామని, చంద్రబాబుకి దమ్ముంటే వాటినీ రద్దు చేయగలరా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోతే మూడు నెలల్లోనే ప్రజల నుంచి తిరుగుబాటు మొదలవుతుందని హెచ్చరించారు.

క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలు సాధన

ఎమ్మెల్యే కూన రవికుమార్

ప్రజాశక్తి - బూర్జ, ఆమదాలవలస

విద్యార్థులు కృషి, పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. బూర్జ, ఆమదాలవలస, సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు ఎటువంటి చెడు స్నేహాలు, వ్యసనాలకు లోను కాకుండా చదువుపైనే దృష్టిసారించాలని సూచించారు. సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఉపాధి పథకంలో నిధులు మంజూరు చేయిస్తానని, రొట్టవలస బాలికల జూనియర్ కళాశాల వసతి భవనాలు, ల్యాబ్‌లు మంజూరుకు కృషి చేస్తానన్నారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆర్ఐఒ ఎస్.తవిటినాయుడు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ గార శశిధర్, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మాజీ జెడ్‌పిటిసి ఆనెపు రామకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు సీతారాంబాబు నాయుడు, మండల ఉపాధ్యక్షులు పి.కన్నంనాయుడు, శివ్వాల సూర్యనారాయణ, నందివాడ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

'తైక్వాండో'లో సత్తా చాటిన క్రీడాకారులు

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

అనంతపురం జిల్లా తాడిపత్రిలో న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యాన ఈనెల 2 నుంచి నాలుగో తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. సబ్ జూనియర్ బాలుర విభాగంలో అండర్ -21 కేజీల విభాగంలో వరుసగా పెద్దిన గగన్ సిల్వర్ మెడల్, అండర్-27 కేజీల విభాగంలో కారే సాక్షాత్ బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు. బాలికల విభాగంలో అండర్ 16 కేజీల విభాగంలో శిమ్మ జోషిత సిల్వర్ మెడల్, అండర్ 18 కేజీల విభాగంలో ఆరంగి లహరి బ్రాంజ్ మెడల్, అండర్ 20 కేజీల విభాగంలో దువ్వు త్రివేణి బ్రాంజ్ మెడల్, అండర్ 35 కేజీల విభాగంలో గొండు మోక్షాన్విత బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు. క్యాడిట్ బాలురు విభాగంలో వరుసగా అండర్ 32 కేజీల విభాగంలో దువ్వు లీలామాధవ్ సిల్వర్ మెడల్, అండర్ 37 విభాగంలో కారి మోక్షిత్ గోల్డ్ మెడల్, అండర్ 41 కేజీల విభాగంలో పల్లి సాయికృష్ణ సిల్వర్ మెడల్ సాధించారు. క్యాడిట్ బాలికల విభాగంలో అండర్ 29 కేజీల విభాగంలో పెద్దిన యశితా బంగారు పతకం కైవసం చేసుకుంది. పతకాలు సాధించిన క్రీడాకారులకు తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు తదితరులు అభినందనలు తెలిపారు.

పత్రికా ప్రకటన

పాస్ పోర్ట్ పోయింది. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం మామిడిపల్లి పోస్ట్ పాతినివలస గ్రామానికి చెందిన తిమ్మల హేమ రాజు, S/o తుంబనాథం చెందిన పాస్ పోర్ట్ నంబర్ Y4386001 సొంత గ్రామం నుంచి కొర్లాంకు జిరాక్స్ కోసం వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయింది. ఎవరికైనా దొరికిన యెడల తిమ్మల. హేమరాజు కి గానీ బారువ పోలీస్ స్టేషన్ లో కానీ అప్పగించాలని విజ్ఞప్తి.... ఫోన్ నంబర్:

6305715247

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
O.S.No.671/2012

Between:-
Koyyana Chandrarao ...Plaintiff
And: **Koyyana Latchumu & others**
...Respondents

To,
R-17: Koyyana Govindamma, W/o Late Rambabu, Household duties, residing at door No:4-54, SC Colony, JR Puram, Ranastlam Mandalam, Srikakulam District.
R-18: Koyyana Gayatri, D/o Rambabu, aged about 13 years, rest -- do--
R-19: Koyyana Madhuri, D/o Rambabu, aged about 11 years, rest -- do--

Please take this notice in the above matter is posted to **13-08-2024** for your appearance. You are here by directed to appear before the above court **at 10-30 A.M. on 13-08-2024** in person or thorough advocate with out fail. Other wise the matter will be decided in your absence.

// By court order //
K. SANKARA RAO
ADVOCATE,
SRIKAKULAM, CELL: 9491567435.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
IA. 431/2022 in OS. 53/2020

Between:
Pydi Bhaskar Rao
...petitioner/ 1st and 2nd defendants
And:
Andhavarapu Venkata laxmana rao & others ...respondents /paintiffs

To,
R-3: Gokidi Yogandhar, S/o Ganga Rao, aged 40, Business R/oD.No.B - 14. Kranti Pride Apartment, Near Kim's Road, Srikakulam Town & District.

Please take this notice in the above matter is posted to **07-08-2024** for your appearance. You are here by directed to appear before the above court **at 10-30 A.M. on 07-08-2024** in person or thorough advocate with out fail. Other wise the matter will be decided in your absence.

// By court order //
కె. సుభాష్
అడ్వకేట్, శ్రీకాకుళం

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కోటబొమ్మాళి.
IA. 51/2022 in O.S 10/2022

Between:- **చింతాడ లక్ష్మి** --వాది
And:-
1.గురువెల్లి కృష్ణవేణి
2. గురువెల్లి ప్రసాదరావు --ప్రతివాదులు
To,
2వ ప్రతివాది:

గురువెల్లి ప్రసాదరావు, S/o లేటు సోమేశ్వరరావు, వయస్సు 25 సం॥, హిందూ, శివాలయం వీధి, తలగాం గ్రామం మరియు పోస్టు మరియు పంచాయితీ, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా.

పై నెంబరు దావాలో వాది ప్రతివాదులుపై టెంపరరీ ఇంజక్షన్‌ను కొరకు పిటిషన్/దావా దాఖలు చేయగా సదరు దావా ప్రస్తుతము మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోటబొమ్మాళి కోర్టులో పెండింగ్‌లో యుండగా సదరు దావాలో గల 2వ ప్రతివాది **తే 07-08-2024ది హాజరు నిమిత్తం వాయిదా అయివున్నందున,** పై తేదిన 2వ ప్రతివాది **ఉదయం గం॥ 10:30 ని॥లకు** పై కోర్టునకు హాజరై స్వయముగానైన, లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగా కోరడమైనది. లేని ఎడల మీ పరోక్షమందు సదరు దావా విమర్శించి తీర్మానించడమగును.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

పేడాడ బాబూరావు అడ్వకేట్స్, టెక్కలి.	బమ్మిడి ధర్మారావు అడ్వకేట్స్, కోటబొమ్మాళి.

BEFORE OF THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR / DISTRICT REGISTRAR, SRIKAKULAM
A.C.P.NO. 30/2024

Between:
M/S. MARGADARSI CHIT FUND PRIVATE LIMITED Rep. by its Branch Manager, SRIKAKULAM ... DISPUTANT
And:
MUNGI GEETHA & 3 Others
...OPPONENTS
TO:
Opp.2 Siddila Ramesh S/o. Panasayya, W/as Senior Auditor (General) Emp.ID. 14422297, Dist. Audit Office, Srikakulam Dist.,

Please take notice that the above dispute is filed against Opp-1 and Three Others for Recovery of Rs.4, 89, 070/- and the same is posted to **30-08-2024** for the appearance of you i.e., Opponent No. 2 before the Deputy Registrar of Chits, Srikakulam at **10-30 A.M.** if you fail to attend the Office of Deputy Registrar of Chits, Srikakulam on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By Order of the Deputy Registrar of Chits)

PUDI RAMBABU
ADVOCATE FOR DISPUTANT
SRIKAKULAM

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కోటబొమ్మాళి.
O.S 10/2022

Between:- **చింతాడ లక్ష్మి** --వాది
And:-
1.గురువెల్లి కృష్ణవేణి
2. గురువెల్లి ప్రసాదరావు --ప్రతివాదులు
To,
2వ ప్రతివాది:

గురువెల్లి ప్రసాదరావు, S/o లేటు సోమేశ్వరరావు, వయస్సు 25 సం॥, హిందూ, శివాలయం వీధి, తలగాం గ్రామం మరియు పోస్టు మరియు పంచాయితీ, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా.

పై నెంబరు దావాలో వాది ప్రతివాదులుపై పర్మినెంట్ ఇంజక్షన్‌ను కొరకు దావా దాఖలు చేయగా సదరు దావా ప్రస్తుతము మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోటబొమ్మాళి కోర్టులో పెండింగ్‌లో యుండగా సదరు దావాలో గల 2వ ప్రతివాది **తే 07-08-2024ది హాజరు నిమిత్తం వాయిదా అయివున్నందున,** పై తేదిన 2వ ప్రతివాది **ఉదయం గం॥ 10:30 ని॥లకు** పై కోర్టునకు హాజరై స్వయముగానైన, లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగా కోరడమైనది. లేని ఎడల మీ పరోక్షమందు సదరు దావా విమర్శించి తీర్మానించడమగును.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

పేడాడ బాబూరావు అడ్వకేట్స్, టెక్కలి.	బమ్మిడి ధర్మారావు అడ్వకేట్స్, కోటబొమ్మాళి.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
IP. No. 12/2024

Between:
Voonna Srinivasa Rao& another ...Petitioners
And: **Korada Kantha Rao & 21 others**
...Respondents
To,
The Respondents are:
1. Korada Kantha Rao, S/o Satyanarayana, Hindu, aged about 45 years, residing at D.No 12-20-65, Jendala veedhi, Srikakulam.
2. Laveti Sankar Rao, S/o Janardhana Rao, Hindu, aged about 50 years, residing at D.No 5-46, Ramalayam veedhi, Mamidipalli, Srikakulam.
3. Palla Siva, S/o Rama Rao, Hindu, aged about 35 years, residing at D.No 1-295, Main street, Peddapadu, Srikakulam.
4. Kaki Ramanayya, S/o Surappadu, Hindu, aged about 40 years, residing at Plot No 33, Paramkusa Nagar colony, Srikakulam.
5. Tankala Mallikarjuna Rao, S/o Surya Rao, Hindu, aged about 48 years, residing at LIG 129, APHB colony, opposite Zilla Parishad, Srikakulam
6. Killamsetty Srinivasa Rao, S/o Rama Rao, Hindu, aged about 40 years, residing at Chinna Bazar, Srikakulam.
7. Varanasi Venkata Ramana, S/o Gurumurthy, Hindu, aged about 45 years, residing at D.No 13-9-14, opposite Apollo Pharmacy, Zilla Parishad, Kaki veedhi, Srikakulam.
8. Sunkari Srinivasa Rao, S/o Sai Raju, Hindu, aged about 30 years, residing at Gajula veedhi, Srikakulam.
9. Andhavarapu Ramesh, S/o Ramarao, Hindu, aged about 35 years, residing at C/o Siva Balajee Medicals, Srikakulam.
10. Tangudu Rama, W/o surya Narayana, Hindu, aged about 30 years, residing at C/o Sri Venkata Surya Kameswari Coconut Oils, Arasavalli Road, Srikakulam.
11. Boina Rajesh, S/o Govinda Rao, Hindu, aged about 38 years, residing at C/o Roya Medicals, Srikakulam.
12. Voonna Srinivasa Rao, S/o Krishna Rao, Hindu, aged about 40 years, residing at HythaNagaram, Opposite Mutyalmma Market, Srikakulam
13. Vysyaraju Hemasundara Raju, S/o Gajapathi Raju, Hindu, aged about 50 years, residing at C/o Kameswari Enterprises, Kalinga Road, Srikakulam.
14. K.Ganesh Prasad, S/o Varahala Rao, Hindu, aged about 45 years, residing at C/o Srirama Finance Office, beside Saraswathi theatre,Srikakulam.
15. M.Venkata Reddy, S/o Bhumireddy, Hindu, aged about 50 years, residing at D.No 4-1-4/3, Punyapu street, Near Manipal Elementary school, Srikakulam.
16. Kancharana Srinivasa Rao, S/o Ananda Rao, Hindu, aged about 40 years, residing at Saibhula thota, Srikakulam.
17. Tirupathamma (Surname not known to the petitioner), W/o Surya Rao, Hindu, aged about 50 years, residing at Saibhula thota, Srikakulam.
18. Potnuru Sunil Kumar, S/o Mutyala Rao, Hindu, aged about 30 years, residing at C/o Venkateswara Departmental stores, Ilisipuram, Srikakulam.
19. Belisenti Divyasri, W/o Sathish, Hindu, aged about 28 years, residing at C/o Potnuru Chandrakala, Pennintipeta, Srikakulam.
20. Baratam Vasudeva Rao, S/o Tirumala Rao, Hindu, aged about 45 years, residing at C/o Shiridi Sai Sweets, opposite Zilla Parishad, Srikakulam.
21. Potnuru Rama Rao, S/o Prasada Rao, Hindu, aged about 40 years, residing at Patrunivalasa, Srikakulam.
22. Voonna Siva Prasad, C/o Geethanjali Public School, Srikakulam.

పై నంబరు పిటిషనులో పిటిషనర్స్ తమను **Insolvent person**గా **Declare** చేయించుమని కోరుచు పైకోర్టులో **I.P.12/2024** నంబరుగా పిటిషనర్స్ పై దాఖలు చేయగా, సదరు పిటిషన్‌లో పై **respondents**కు నోటీసు నిమిత్తం మరియు జనరల్ నోటీసు నిమిత్తం పై కోర్టు **తే 09-08-2024 దీ కి వాయిదా అయి వున్నది.** కావున ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలు ఉన్నయెడల **తే 09-08-2024 దీని పగలు 10-30 గంటలకు** పై కోర్టులో హాజరై వారికి గల ఆక్షేపణలు తెలియపరచుకో వలెను. లేనియెడల పిటిషనర్స్ తరుపున శ్రీ కోర్టు వారు ఆర్డరు జారీ చేయుదురని యీ బహిరంగ ప్రకటన మూలంగా జన యావన్మందికి తెలియ జేయడమైనది.

// బై కోర్టు ఆర్డర్ //
Y.G. నాయుడు, న్యాయవాది,
కొత్తవలస, ఫోన్: 9182926684.


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిరీష

మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి- మందస

గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. మండలంలోని బలియాసాయి గ్రామానికి నూతన రోడ్డు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి టిడిపి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. గత వైసిపి పాలనలో గిరిజన ప్రాంతాలు పూర్తిగా నిరాదరణకు గురయ్యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన రోడ్లకు కనీసం వైసిపి ప్రభుత్వం ప్యాచ్ వర్క్ చేయలేదని ఎద్దేవా చేశారు. గిరిజనుల అభ్యున్నతికి వినియోగించాల్సిన సబ్‌ప్లాన్ నిధులను జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, రట్టి లింగరాజు, దాసరి తాతారావు, తమరి భాస్కర్, చంద్రశేఖర్, మహేష్, జగన్నాయకులు, జగన్, సవర శంకర్ పాల్గొన్నారు.


సిఎం చంద్రబాబు నాయుడుతో నాయకులు

ఒబిసిలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

పోలాకి: ఒబిసి సంక్షేమ సంఘం సమస్యలు పరిష్కరించాలని ఒబిసి రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఎ.వరప్రసాద్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి తులసిపాటి కృష్ణంరాజు కోరారు. అమరావతిలోని సిఎం నారా చంద్రబాబు నాయుడును సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామిటేడ్ పోస్టులు నియామకాల్లో ఒబిసి సంక్షేమ సంఘ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్‌ను, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌లను కూడా మర్యాద పూర్వకంగా కలిశారు. సిఎం సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఒబిసి రాష్ట్ర సంఘ సభ్యులు బొంగు ప్రవీణ్ కుమార్, దేశిల్ల అప్పలరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

స.హ చట్టం జిల్లా మీడియా ఇన్‌ఛార్జిగా శ్రీనివాస్

ప్రజాశక్తి- ఆమదాలవలస


శ్రీనివాస్

జిల్లా సమాచార హక్కు చట్టం న్యాయ పోరాట సమన్వయ కమిటీ, ప్రజారక్షణభేరి జిల్లా మీడియా ఇన్‌ఛార్జిగా పట్టణానికి చెందిన ధవళ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. నియోజకవర్గ ఎన్‌టివి రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టం న్యాయపోరాట సమన్వయ కమిటీ, ప్రజారక్షణబేరి మీడియా ఇన్‌ఛార్జిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం


రణస్థలం రూరల్ : మాట్లాడుతున్న కమిషన్ సభ్యులు సీతారాం

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

తల్లిపాలు అమృతంతో సమానమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా సోమవారం మండలంలోని పిసిని పంచాయతీ మాదిగపేటలో స్త్రీ శిశ, సంక్షేమశాఖ, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఝాన్సీ సారధ్యాన ఏర్పాటు చేసిన ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి దివ్య ఔషదం వంటివని, రోగ నిరోధక శక్తిని పెంచుతాయన్నారు. తల్లిపాలు సమృద్ధిగా అందుతున్న పిల్లలు ఆరోగ్య వంతమైన ఎదుగుదలను పొందుతారన్నారు. నేటి ఆధునిక పోకడలతో తల్లులు వారి బిడ్డలకు పాలు అందివ్వడం నామోషీగా భావిస్తున్నట్టు వివిధ అధికారిక నివేదికలు బహిర్గతం చేస్తుండడం దిగ్భ్రాంతి కలిగిస్తోందన్నారు. బిడ్డకు జన్మనిచ్చిన అరగంటలో తల్లి పాలివ్వడం వలన ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ అంశాలను అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది సమాజంలో విరివిగా అవగాహన కార్యక్రమాలు, సదస్సులు ఏర్పాటు చేసి బహిర్గతమైతే చక్కని ఫలితాలను చూడగలమన్నారు, అనంతరం ఐసిడిఎస్, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఝాన్సీ మాట్లాడుతూ తల్లులు చంటి పిల్లలకు పాలు అందించడం వలన కేన్సర్‌తో పాటు గుండె జబ్బులు కూడా దరి చేరవన్నారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.వి.రమణ మాట్లాడుతూ తల్లిపాలు వలన బిడ్డలకు జరిగే ఆరోగ్యవంతమైన మేలుపై విస్తృత ప్రచారం చేస్తామన్నారు. కార్యక్రమంలో పిసిని పంచాయతీ సర్పంచ్ రెడ్డి విశ్వేశ్వరరావు, మాజీ ఎంపిటిసి బొంతు జగన్నాథం, జిసిడిఒ సింహాద్రి నీరజ, ఎంఇఒ బోనెల లావణ్య, ఎసిడిపిఒ ఎం.సుగుణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. బలగ సెక్టార్ భావాజీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు ఇన్‌ఛార్జి రెడ్డి సూర్యనారాయణ, రెడ్డి శంకర్, సిడిపిఒ శోభారాణి, టిడిపి నాయకులు చిట్టి నాగభూషణం, తంగి నర్సింగరావు, రెడ్డి ఆమని, సాదు కోటి, పరమేష్, కోలా చిరంజీవి, అజయ్, తంగి గణేష్, పురుషోత్తం పాల్గొన్నారు.

నగరంలోని గుజరాతీపేట సెక్టార్ 32వ వార్డు హయాతినగరం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్ పిఒ శోభారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ర్యాలీ నిర్వహించి తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి తోనంగి వెంకన్నయాదవ్, టిడిపి నాయకులు బూర బీన, కింతలి మన్మథరావు, లావేటి రమేష్, కురిటి అప్పారావు, పి.సూరిబాబు, జనసేన నాయకులు అలబాన అప్పల రాజు పాల్గొన్నారు.

పాతపట్నం : తల్లిపాలే బిడ్డలకు బలమైన పౌష్టికాహారమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. పాతపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యాన స్థానిక బిసి కమ్యూనిటీ హాలులో నిర్వహించిన తల్లిపాలు వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 20 గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఒ విమలరాణి, అంగన్వాడీ కార్యకర్తలు, టిడిపి మండల అధ్యక్షులు పైల బాబ్జి, కొత్తూరు వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: రోగనిరోధక శక్తి పెంపొందించడంలో తల్లిపాలు దివ్యౌషధంగా పనిచేస్తాయని ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ లత అన్నారు. సెక్టార్ పరిధిలోని గరుడుభద్రలో తల్లిపాలు వారోత్సవాల సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు అందివ్వడంలో నిర్లక్ష్యం తగదన్నారు. తల్లిపాలులో పోషకాలు మెండుగా ఉంటాయన్నారు. తల్లిపాలు విశిష్టతను


పాతపట్నం : పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఎంజిఆర్

వివరించడానికే ఏటా ఐసిడిఎస్ ఆధ్వర్యాన తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిపాలు ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ నిర్వహించి, గర్భిణులకు పౌష్టికాహారం అందించి సన్మానించారు.

కవిటి: పుట్టిన గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని సర్పంచ్ డి.కుమారి, టిడిపి నాయకులు ఆరింగి మధు, బెందాళం రమేష్ అన్నారు. కవిటి, బట్టివానిపాలెం, రాజపురం, దుగాణపుట్టుగ, మాణిక్యపురం, కళింగపట్నం అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎ.రాజు, బి.కామరాజు, డి.దుర్యోధన, డి.భద్రాచలం, బి.తిరుమలరావు, ఇఒ వీరభద్రస్వామి, అంగన్వాడీ సూపర్‌వైజర్లు కృష్ణవేణి, లక్ష్మి, పల్లవి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : 22వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో నిర్వహించిన తల్లిపాలు వారోత్సవంలో కౌన్సిలర్ కాళ్ల దిలీప్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుజాత, ఎఎన్ఎం శాంతి, మహిళా పాతిమా, పుణ్యవతి, ఆశా కార్యకర్తల ఇందిర, సరోజన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు చేశారు.

పలాస : కాశీబుగ్గ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని తాళభద్ర, జయరామచంద్రపురం, పెంటిభద్ర, తాళబద్ర-2 అంగన్వాడీ తల్లిపాటు వారోత్సవాలను నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్.శైలజ, ఆర్.కృష్ణవేణి, ఎస్.శాంతి, రమా పాల్గొన్నారు.

నందిగాం : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ పిఒ పి.శోభారాణి అన్నారు. మండలంలోని దేవలపత్రలో సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్వాడీలతో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జలజాక్షి పాల్గొన్నారు.


కవిటి : పౌష్టికాహారాన్ని అందజేస్తున్న టిడిపి నాయకులు

117 జిఒను రద్దు చేయాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

పలాస: గత ప్రభుత్వం హయాంలో అమలు చేసిన విద్యారంగ సంస్కరణలు ఫలితంగా విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మార్చిన జిఒ నంబరు 117ను తక్షణమే రద్దు చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీషకు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీప్రైమరీతో పాటు 1 నుంచి 5 తరగతులను ఒకే పాఠశాలగా నడపాలని అన్నారు. ఒకే సిలబస్ ఒకే పరీక్షా విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైస్కూళ్లలో రెండు మీడియాలకు సమాంతరంగా కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించి పనిభారం తగ్గించాలని కోరారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌లను, భాష వాలంటీర్లను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలన్నారు. కోవిడ్ సమయంలో మృతి చెందిన మోడల్ స్కూల్ టీచర్ల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ... సిఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఆమెను కలిసిన వారిలో పి.నాగేశ్వరరావు, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ ఎల్.వి.చలం, కార్యదర్శి కె.రామారావు, ఎల్.ఢిల్లీరావు, జి.మధు, పలాస అధ్యక్షుడు సిద్ధు, కార్యదర్శి ఎస్.వెంకటరమణ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

లావేరు : మండలంలోని పాతకుంకాం సర్పంచ్ సెటికం వెంకటరమణను ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ సోమవారం పరామర్శించారు. వెంకటరమణ తల్లి అదిలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ పుచ్చల దాము, ధనంజయ, పడాల శ్రీను, గొర్లె ప్రభాకర్, వాసు, కిల్లారి మధు, పెరుమల్ల రమణ, వెంకటరమణ, పైడయ్య తదితరులు ఉన్నారు.


వెంకటరమణను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- రణస్థలం

జె.ఆర్.పురం పోలీసుస్టేషన్ పరిధిలో 16వ నెంబర్ జాతీయ రహదారి పతివాడపాలేం గ్రామ సమీపంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై సోమవారం ఉదయం 3 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్.ఐ. కె.గోవిదరావు తెలిపారు. శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న రోడ్డుపై ఈప్రమాదం జరిగిందని మృతి చెందిన మగవ్యక్తి వయస్సు 40 నుంచి 45 సంవత్సరాల వయసు ఉంటుందని తెలిపారు. ఎడమ చేయి మోచేయిపై నాగీసు, రుప అను పచ్చబొట్టు, ఎడుమ ప్రక్క ఛాతిపై అమ్మ అనే పచ్చబొట్టు, కుడి మోచేయిపై రూప అనేపచ్చబొట్టు ఉన్నాయని, నలుపురంగు లోవరు, మెరూన్ నలుపు డిజైన్ షర్టు, మెడలో నల్లని తాడుతో రుద్రాక్ష ఉందని ఎవరికైనా తెలిసినవారు 6309990850 నెంబర్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి


గాయపడిన ముఖేష్

మండలం జాతీయ రహదారిలో స్థానిక సామాజిక ఆస్పత్రి సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒడిశా రాష్ట్ర గారబందకు చెందిన కారు డ్రైవర్ ముఖేష్ గాయపడ్డాడు. ఒరిశా నుంచి కోటబొమ్మాళి మండలం నిమ్మడలోని ఓ గ్రానైట్ కంపెనీకి వస్తుండగా కారు అదుపు తప్పి పక్కనున్న డివైడర్ నుంచి మరో రోడ్డుపైకి తుళ్లి పడుతూ నరసన్నపేట వైపు నుంచి వస్తున్న ఒక కంటైనర్ బలంగా ఢీకొని అవతలి డివైడ్‌పైకి వెళ్లి పడిపోయింది. ఈ ప్రమాదంలో కంపెనీ యజమాని కారు బెలూన్ సహాయంతో సురక్షితంగా బయటపడ్డారు. డ్రైవర్ ముఖేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు కోటబొమ్మాళి సామాజిక ఆస్పత్రికి తరలించారు. అలాగే కోటబొమ్మాళి కన్నేవలస వెళ్తున్న బైపాస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బైపాస్ రోడ్‌లో ఒక ద్విచక్ర వాహనానికి మరో ద్విచక్ర వాహనం ఓవర్ టెక్ చేసే క్రమంలో రెండూ ఢీకొన్నాయి. ఈ సంఘటనలో సంతబొమ్మళి మండలం ఆకులు సత్యవరానికి చెందిన వై.నీలకంఠం, బృందావనానికి చెందిన బి.ప్రసాద్‌లు, అలాగే కోటబొమ్మాళి మండలం తల్లిపేటకు చెందిన టి.సింహాచలం, జి.కృష్ణలు గాయపడ్డారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాహ్మణతర్లాలో విషాదఛాయలు

ప్రజాశక్తి- పలాస

మండలంలోని బ్రాహ్మణతర్లాకు చెందిన వ్యాపారవేత్త డోకి తిరుపతి కుమారుడు డోకి నిరంజన్ విశాఖపట్నం ఆనందపురం సమీపం గంభీరం రిజర్వాయరులో ఆదివారం మునిగి మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం భీమిలి ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామానికి తీసుకొచ్చారు. దీంతో ఒక్కసారిగా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అనతరం మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. నిరంజన్ మృతిపై పలాస వైశ్య సంఘం గౌరవాధ్యక్షులు మల్లా భాస్కరరావు, బ్రాహ్మణతర్లా వైశ్య సంఘ నాయకులు వూన కృష్ణమోహన్, గ్రీన్ క్లబ్ మాజీ అధ్యక్షుడు వూన రత్నాకర్, మాజీ సర్పంచ్ వూన ఆనందం, వూన కామేశ్వరరావు, టిడిపి మండల కార్యదర్శి దువ్వాడ సంతోష్‌కుమార్, టిడిపి నాయకులు వడ్డీ యాదగిరి, ఆళ్ల వెంకటరావు, ఆళ్ల కృష్ణారావు, ఆర్.సుధాకర్, బమ్మిడి ఆనంద్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పైల వెంకటరావు సంతాపం తెలిపారు.


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎఎస్‌పి ప్రేమకాజల్

బాధితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ప్రజా పరిష్కార వేదికలో అర్జీలు అందించిన బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని జిల్లా అదనపు ఎస్పి ప్రేమకాజల్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వారితో ముఖా ముఖి మాట్లాడి, సమస్యలను తెలుసుకొని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియజేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అధికారులను అదేశించారు. ఈ సందర్భం గా వివిధ సమస్యలపై 50 అర్జీలు స్వీకరించారు.

మార్కెట్‌లోకి 'సుజుకి ఎవెన్యూస్'

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మంచి మైలేజ్‌తో పాటు, అధునాతన ఇంజన్, హార్డ్‌వేర్‌ను కలిగిన సుజుకి ఎవెన్యూస్ 125 కొత్త రంగుల్లో మార్కెట్‌లోకి విడుదలైందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. పెద్దపాడు రోడ్డులోని సుజుకి మోటర్ షోరూమ్‌లో న్యూ వేరియంట్ లుక్‌తో వచ్చిన సుజుకి ఎవెన్యూస్ 125 సిసిని ఆయన మార్కెట్‌లో సోమవారం విడుదల చేశారు. ఐదు రంగులతో వాహనాలు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. షోరూమ్ మేనేజింగ్ డైరెక్టర్ అంధవరపు లక్ష్మణరావు స్కూటర్‌లోని ఫీచర్లలో బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, కాల్, ఎస్ఎంఎస్, వాట్సాప్ హెచ్చరికలతో పాటు టర్న్-బై-టర్న్ నావిగేషన్ వంటి ఫీచర్లును వివరించారు. స్కూటర్ సైడ్ స్టాండ్ కట్, ఆఫ్, యుఎస్‌బి ఛార్జింగ్ సాకెట్, కాంబి బ్రేకింగ్‌తో కూడా వస్తుందన్నారు. కార్యక్రమంలో కోరాడ రమేష్, షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.


సుజుకి బైక్‌ను విడుదల చేస్తున్న శంకర్

ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక


ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

జి.సిగడాం: జి.సిగడాం నవదుర్గ ఆటోవర్కర్ యూనియన్ సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిత్తిరి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా శివుడు, సహాయ కార్యదర్శిగా పి.లక్ష్మణరావు, కోశాధికారిగా రెడ్డి గన్నరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వెలమల రమణ మాట్లాడుతూ గ్రామీణ రవాణాలో ఆటోలది చాలా కీలక పాత్రన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ చట్టం చేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలు చేయాలని కోరారు. రోడ్డు పన్ను, ఇన్స్యూరెన్స్, అపరాధ రుసుం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులంతా ఐక్యంగా హక్కులు సాధించు కోవాలని కోరారు. సమావేశంలో ఎస్.జగదీష్, నాగరాజు, శ్రీను, పాపినాయుడు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు రామ్మోహనరావు

ప్రజాశక్తి- పలాస


రామ్మోహనరావు

పలాస ఆర్‌టిసి డిపోలో పనిచేస్తున్న గురుగుబెల్లి రామ్మోహనరావు అఖిల భారత ప్రజా రవాణా సంస్థ (ఎఎస్ఆర్ టియు) ఆధ్వర్యాన ఆల్ ఇండియా అథ్లెటిక్స్ పోటీల్లో భాగంగా నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో 1000 మీటర్ల ఫాస్ట్ వాక్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచారు. ముందుగా విశాఖపట్నం కైలాసగిరి క్రీడా మైదానంలో జూలై 14న విజయనగరం జోన్-1లో వంద మీటర్లు, వెయ్యి మీటర్లు ఫాస్ట్ వాక్‌లో పోటీలో పాల్గొన్నారు. ఇందులో జోన్ స్థాయిలో రెండు విభాగాల్లో ద్వితీయ స్థానం సాధించారు. అనంతరం ఆగస్టు 3న గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రీడా మైదానంలో 50 ఏళ్లు పైబడిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో (నెల్లూరు, కడప, విజయనగరం జోన్లు) వెయ్యి మీటర్లు ఫాస్ట్ వాక్‌లో పాల్గొని రెండో స్థానంలో నిలిచారు. దీంతో సెప్టెంబరులో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రామ్మోహన రావుకు డిపో మేనేజర్ ఆర్.సీతారాంనాయుడు, అసిస్టెంట్ మేనేజర్ పినకాన సంతోష్‌కుమార్, యూనియన్ నాయకులు అభినందించారు.

కార్యకర్తగా పనిచేస్తా

కవిటి: జనసేన పార్టీలో తానొక కార్యకర్తగా పనిచేస్తానని, తనకు ఎటువంటి పదవులు, హోదాలు అవసరం లేదని విశ్రాంత డిఎస్‌పి, హైకోర్టు న్యాయమూర్తి ఎన్.వి.వి.ప్రసాదరావు అన్నారు. మండలంలోని జగతిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సుమారు 300 మంది కార్యకర్తలతో కలిసి ఇచ్ఛాపురం జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు సమక్షంలో పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం ప్రసాదరావు మాట్లాడుతూ కేవలం పవన్ కల్యాణ్ ఆశయాలు, ప్రజాసేవకు ఆకర్షితుడినై పార్టీలో చేరానన్నారు. తనకున్న పరిచయాలు, అనుభవంతో పార్టీ


సభ్యత్వం తీసుకుంటున్న ప్రసాదరావు

పటిష్టపరచడానికి కృషి చేస్తానని తెలిపారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి లోళ్ల రాజేష్, దాసరి రాజు మాట్లాడుతూ పెద్దలు, అనుభ వజ్ఞులైన ప్రసాదరావు సేవలు పార్టీకి అవసరమని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు టి.దుర్యోధనరెడ్డి, ఎన్.హరిబెహరా, ఎ.సురేష్, ఎం.సీతాలు, ఎల్.ధనుంజయ పాల్గొన్నారు.


నేత్రాలను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

నౌపడ : సంతబొమ్మాళి మండలం నౌపడలో రామాలయం వద్ద సోమవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. నారాయణ కమలం శ్రేయోనిది ట్రస్టు ఆధ్వర్యాన శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన శిబిరంలో నౌపడ పరిసర ప్రాంతాల నుంచి 119 మంది నేత్ర వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 35 మందిని శాస్త్ర చికిత్సల నిమిత్తం శంకర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన బస్సులో ఆస్పత్రికి తరలించారు. స్థానిక పిహెచ్‌సి వైద్యులు పరిమళ, నందిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు విజయానందరాజా, జయకృష్ణారెడ్డి, శంకర్ ఫౌండేషన్ క్యాంపు కో-ఆర్డినేటర్ టి.రామారావు, ఆప్తమాలజిస్టు టి.శివప్రసాద్, స్థానిక పారామెడికల్ ఆప్తాలమిక్ అధికారి ఎం.ఆర్.కె.దాసు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వ అన్యాయం

మాజీ స్పీకర్ సీతారాం


సమావేశంలో మాట్లాడుతున్న సీతారాం

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

రాష్ట్రంలో రైతులకు సర్వహక్కులు కల్పిస్తూ వైసిపి ప్రభుత్వం రూపొందించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను సిఎం చంద్రబాబునాయుడు రద్దు చేసి రైతులకు తీవ్ర అన్యాయం చేశారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. సోమవారం సరుబుజ్జిలి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన వైసిపి మండల స్థాయి విస్తృత సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. వైసిపి కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మండల స్థాయిలో జరిగే సర్వసభ్య సమావేశాలు ఇతర సమావేశాల్లో వైసిపి ప్రజా ప్రతినిధులందరూ ఐకమత్యంగా అధికారులను, ప్రభుత్వ ప్రతినిధులను నిలదీయాలన్నారు. కార్యక్రమలో ఎంపిపి ప్రతినిధి కె.వి.జి.సత్యనారాయణ, జెడ్‌పిటిసి సురవరపు నాగేశ్వరరావు, వైసిపి నాయకులు పేడాడ చిరంజీవిరావు, గోవింద, వెంకట శివానందమూర్తి, మూడడ్ల రమణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఘర్షణపై

డిప్యూటీ డిఇఒ విచారణ

ప్రజాశక్తి- పొందూరు

మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వారం రోజుల క్రితం జరిగిన విద్యార్థుల మధ్య ఘర్షణపై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా ఉప విద్యాశాఖాధికారిణి విజయ్ కుమారి పాఠశాలలో సోమవారం విచారణ చేపట్టారు. విద్యార్థుల మధ్య ఘర్షణల్లో ధనుంజయ్ అనే విద్యార్థి చేయి విరిగింది. ఈ సంఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన అధికారులు విచారణకు ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను విచారించారు. విద్యార్థుల మధ్య ఎందుకు ఘర్షణ జరిగింది, దీనిపై హెచ్‌ఎం తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. హెచ్‌ఎం పి.వెంకటరావు స్పందించక పోవడంపై డివైఇఒ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌ఎం స్పందనపై చేయివిరిగిన విద్యార్థి తల్లితండ్రులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయకుమారి మాట్లాడుతూ సంఘటనపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు. హెచ్‌ఎం సెలవుపైనా ఆమె స్పందించారు. పిఎంసి ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎవరికీ సెలవులు మంజూరు చేయడం లేదని, హెచ్‌ఎం సెలవు ధరఖాస్తును ఆమోదించలేదని, దీనికారణంగా హెచ్‌ఎం పాఠశాలకు గైర్హాజరైనట్లు మాత్రమే గుర్తించడం జరుగుతుందన్నారు.

బెంతు ఒరియా విద్యార్థులను ఆదుకోవాలి


వినతిపత్రం అందజేస్తున్న బెంతు ఒరియాలు

ప్రజాశక్తి- కవిటి

తరగతి ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో బెంతు ఒరియా విద్యార్థులు పలు అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఉన్నతాధికారుల దృష్టికి తమ సమస్య తీసుకెళ్లి పరిష్కారం చూపించాలని బెంతు ఒరియా యూత్ అధ్యక్షుడు సుమన్ బిసాయి, హరికృష్ణ బిసాయి, దుదిస్టి మజ్జి కోరారు. తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో తహశీల్దార్ మురళీమోహన్‌ను కలిసి వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతి ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో చాలామంది బెంతు ఒరియా విద్యార్థులు ఉన్నత చదువుల్లో సీట్లు, హాస్టల్లో సదుపాయం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ కలెక్టర్ దృష్టికి సమస్య తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం బెంతు ఒరియాల తరపున పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో కాళీ సాహు, వంశీ బిసాయి, బృందావన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

ప్రజాశక్తి- కొత్తూరు

విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.రవికుమార్ అధ్యక్షతన పాతపట్నానికి చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యాన సోమవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు, మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో వై.గోపాల్ దాస్‌నాయుడు, ఎల్.తులసీవరప్రసాదరావు, ఎల్.తాతబాబు, ఎం.గాంధీ, ఎ.మాధవరావు, ఎ.అరుణ్‌కుమార్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ బి.రాంబాబు పాల్గొన్నారు.


మెమొంటోను అందజేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి


మాట్లాడుతున్న త్రినాథస్వామి

సోంపేట: రైతు సాగుచేస్తున్న అన్ని రకాల పంటలకు ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే ఈ పంట ఆధారమని శ్రీకాకుళం వ్యవసాయ వనరుల కేంద్రం వ్యవసాయ ఉప సంచాలకులు కె.త్రినాథస్వామి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు మండలాల ఎఒలతో, సిబ్బందితో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ సహాయకులు కచ్చితంగా సర్వే నంబర్ వారీగా, సాగునీటి వసతి వారీగా, పంట రకం వారీగా, సాగు యజమానులు, అనుభవదారులు, కౌలుదారులను వారి భూమి హక్కుల వారీగా నమోదు చేయాలని సూచించారు. నాలుగు మండలాల వ్యవసాయ సహాయకులకు ఈపంట, ఇండి గ్యాప్ పొలంబడిపై వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహనరావు అవగాహన కల్పించారు. మర్లపొలమ్మ రైతు ఉత్పత్తి దారు సంఘం తనిఖీ సంస్థగా మేలైన, నాణ్యమైన, విలువాదరిత వ్యవసాయ ఉత్పత్తులు మంచి ధర వచ్చేలా సేంద్రీయ ఎరువులతో, కాలుష్య రహిత ఆహారం తయారీకి, సేంద్రీయ ఉత్పత్తుల ధ్రువీకరణకు ఈ ఖరీఫ్‌లో పొలంబడి నిర్వహించి పత్రాలు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎఒలు బి.నరసింహమూర్తి, కె.తిలక్, టి.భార్గవి, ఆర్బ్ సిఇఒ ప్రియాంక, ప్రకృతి వ్యవసాయం క్షేత్ర సిబ్బంది, మహిళా సంఘాల సిసి ధనలక్ష్మి, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



రోడ్డుపై గోతులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

అరసవల్లిని అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరసవల్లిని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని అరసవల్లి ప్రాంతంలో సోమవారం ఆయన నగర పాలక కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యనారాయణ స్వామి దేవాలయం ఉన్న అరసవల్లి గ్రామం దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారంలో ఉందని, గడచిన ఐదేళ్ల పాలనలో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. అరసవల్లి దేవాలయంతో పాటు గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

'ఐతమ్' ప్రొఫెసర్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్



జయలక్ష్మి

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఇసిఇ విభాగంలో సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న జయలక్ష్మి ఆనెమ్ము జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో పిహెచ్ డిగ్రీని మంజూరు చేసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఐతమ్ ప్రొఫెసర్ డాక్టర్ జి.సతీష్‌కుమార్, జెఎన్‌టియు కాకినాడ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.మధుల మార్గదర్శకత్వంలో మెటహరిస్టిక్ ఫ్రాక్షనల్ కాల్క్యులస్ ఆప్టిమైజేషన్ బేస్డ్ డీప్ లెర్నింగ్ ఆల్గోరిథమ్ ఫర్ ఆర్టిఫ్యాక్ట్స్ రిమూవల్ ఫ్రమ్ ఈఈజి సిగ్నల్స్' అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్‌డి ప్రదానం చేసిందని పేర్కొన్నారు. డైరెక్టర్‌తో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌డి డాక్టర్ వి.అశోక్‌కుమార్, ఆరెడ్డి డీన్ డాక్టర్ ఆర్.శ్రీరాములు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



శివాజీతో మత్స్యకారులు

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా మత్స్యకార సంఘ నాయకులు కోరారు. ఈ మేరకు మాజీ మంత్రి గౌతు శివాజీని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మత్స్యకార భరోసా, రాయితీపై వలలు, బోట్లు పంపిణీ, డిజల్‌పై ప్రభుత్వం ఇచ్చే రాయితీ పెంచేలా కృషి చేయాలని కోరారు. దీనిపై శివాజీ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సూరాడ చంద్రమోహన్, గోవింద్, పాపారావు, మైలపిల్లి త్రినాథరావు, శ్రీనివాసరావు, వంక రామారావు, నర్సింగరావు పాల్గొన్నారు.



పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

పాఠ్యపుస్తకాల పంపిణీ

పాతపట్నం: పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే పాఠ్యపుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. విద్యార్థుల్లు లక్ష్యాన్ని ఏర్పరుచుకొని దానిని సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సిర్ల జోగారావు, టిడిపి మండల అధ్యక్షులు పైల బాబ్జి, సైలాడ సతీష్, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు పాల్గొన్నారు.



అన్న సమారాధన చేస్తున్న ఎమ్మెల్యే ఎన్ఇఆర్

డొక్కా సీతమ్మ ఆదర్శప్రాయం

రణస్థలం రూరల్: డొక్కా సీతమ్మ జీవితం ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో జనసేన నాయకుడు గొర్లె సూర్య నడుపుతున్న డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రంలో జనసేన ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి విశ్వక్సేన్‌తో కలిసి భోజనం వడ్డించారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సూర్యను అభినందించారు. కార్యక్రమములో కూటమి నాయకులు బాలి శ్రీను, వడ్డాది శ్రీను, కొమర లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు శుభాకాంక్షలు

ఇచ్ఛాపురం : నూతనంగా బాధ్యతలు చేపట్టి తహశీల్దార్ వెంకటరావుకు టిడిపి నాయకులు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సాలీన ఢిల్లీ, టౌన్ ప్రధాన కార్యదర్శి నందిక జాని, రెయ్యి జానకీరావు, నందిగాం కోటేశ్వరరావు, గాలి పాపారావు, గిరీష్‌అనుపన, నారాయణస్వామి, కృష్ణారావు పాల్గొన్నారు.

నేడు ఎండల మల్లన్న హుండీ లెక్కింపు

టెక్కలి రూరల్ : మండలంలో రావివలసలో దేవాదాయశాఖ పరిధిలోని ఎండల మల్లికార్జునస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు హుండీని లెక్కిస్తున్నామని ఇఒ వాకచర్ల రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా స్థానిక సంతోషీమాత ఆలయం హుండీ లెక్కింపు కూడా మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ టి.పి.మనస్వి తెలిపారు.

జెడ్‌పిటిసికి కృతజ్ఞతలు

పోలాకి: మండలంలోని బొద్దాం పంచాయతీ ఇలపండ పేటకు సిసి రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారని యువకులు జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎంపిపి ముద్దాడ బైరాగినాయుడు, సర్పంచ్ బెండి శ్రీనివాసరావులతో మాట్లాడారు. పంచాయతీ నుంచి నిధులు మంజూరు చేసి సిసి రోడ్డు వేయించాలని సూచించారు. స్థానికులు విన్నవించిన విన్నపాన్ని అక్కడక్కడ పరిష్కరించడంతో గ్రామస్తులు కృష్ణచైతన్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటు డిసిసిబి మాజీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎఎంసి మాజీ చైర్మన్ దుంపల భాస్కరరావు, యువజన విభాగం అధ్యక్షులు చింతు రాఘవరావు, మండల పార్టీ అధ్యక్షులు కణితి కృష్ణారావు, జెసిఎస్ కన్వీనర్ కణితి సత్తిబాబు, సర్పంచ్ బెండి శ్రీనివాసరావు ఉన్నారు.

సాగునీరు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

నారాయణపురం, తోటపల్లి కుడికాలువ ద్వారా పంట భూములకు ఈ నెల 6న సాగునీరు విడుదల చేయనున్నామని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. పెదపాడు రోడ్డులో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం నారాయణపురం, తోటపల్లి కాలువలకు సకాలంలో నీరు విడుదల చేయకపోవడంతో వేలాది మంది రైతులు తీవ్ర అవస్థలు పడ్డారన్నారు. పంటలు కళ్లెదుటే ఎండిపోతున్నా పట్టించుకోలేదని, సాగునీరు లేక ఏం చేయాలో తోచక దూర ప్రాంతాల నుంచి ఇంజన్లు పెట్టి అవస్థలు పడ్డారన్నారు. అన్నదాతల ప్రయోజనమే లక్ష్యంగా శివారు భూములకు సైతం నారాయణపురం, తోటపల్లి కాలువల ద్వారా సాగు నీరందించి రైతులు అవస్థలు తీరుస్తామన్నారు. ఇప్పటికే తోటపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీరు విడుదలకు చర్యలు తీసుకున్నామన్నారు. వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అనేక చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. జలవనరుల శాఖ నార్త్‌కోస్ట్ సిఇతో మాట్లాడామని మంగళవారం నాటికి సాగునీటి విడుదలకు నార్త్ కోస్ట్ సిఇ అంగీకరించారని తెలిపారు. రైతాంగం సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

లీగల్ వాలంటీర్ల ద్వారా పింఛన్లు ఇప్పిస్తాం



మాట్లాడుతున్న జడ్జి మాధురి

ప్రజాశక్తి పలాస

పింఛన్లు అందని వితంతువులకు లీగల్ వాలంటీర్ల ద్వారా దరఖాస్తులు స్వీకరించి పింఛను ఇప్పించేందుకు కృషి చేస్తామని స్థానిక సివిల్ జడ్జి యు.మాధురి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యాన పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన వితంతువులకు ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లదారులకు సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పింఛను రాలేదని ఎవరూ బాధపడవద్దని అన్నారు. పింఛను రాని వారి నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించి వాటిని హైకోర్టు పంపించి ప్రభుత్వం నుంచి పింఛన్లు మంజూరయ్యేలా చూస్తామన్నారు. అర్హత ఉండి వితంతు పింఛను అందని వాళ్లు మరలా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒలు మెట్ట వైకుంఠరావు, డి.తిరుమలరావు, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జి.ఎం.ఎస్.అనిల్‌రాజు, న్యాయ వాదులు బి.కె.ఆర్.పట్నాయక్, కోత రజనికుమార్, జి.ప్రభాకర్, చిట్టిబాబు, కె.దేవరాజు, ఉషారాణి, రవికుమార్ పాల్గొన్నారు.

రుణాలు సక్రమంగా చెల్లించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

స్వయంశక్తి సంఘాలు తీసుకున్న రుణాల నుంచి వారి కుటుంబాలకు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పనిచేయాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి కోరారు. సోమవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అన్ని సంఘాలు పంచ సూత్రాలను పాటిస్తూ, ఎ గ్రేడ్‌లో ఉండాలన్నారు. పొదుపు నిల్వల నుంచి సభ్యుల అవసరం మేరకు అప్పులు వాడుకొని సక్రమంగా తిరిగి చెల్లించాలన్నారు. వెలుగు ఎపిఎం పైడి కూర్మారావు మాట్లాడుతూ ఉమెన్ లీడ్ ఎంటర్‌ప్రైజెస్ స్థాపన కోసం సంఘాల్లో సభ్యులు వ్యక్తిగతంగా బ్యాంకుల నుంచి రుణం పొందవచ్చునని తెలిపారు. తీసుకున్న రుణాలతో వస్తు తయారీ రంగంలో యూనిట్లను స్థాపించుకోవాలని సభ్యులను కోరారు. మండల సమాఖ్య ఉపాధ్యక్షురాలు ఉషారాణి, కోశాధికారి రేణుక, కార్యదర్శి వేణమ్మ, ఉప కార్యదర్శి రోజా, క్లస్టర్ కోఆర్డినేటర్లు, అకౌంటెంట్ రోజా, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ పాల్గొన్నారు.



రక్తదాతలను అభినందిస్తున్న శివ, మాధవి

రక్తదానంతో ప్రాణదానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

తమ రక్తాన్ని పంచి తమదైన రీతిలో సమాజానికి సేవ చేస్తున్న వారే రక్తదాతలని సాఫ్రాన్ హోటల్ అధినేత మాధవి, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు మిమిక్రీ శివ అన్నారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న సాఫ్రాన్ హోటల్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ కొందరికి రక్తం ఎక్కువ ఉంటే మరి కొందరికి చాలా తక్కువగా ఉంటుందని చెప్పారు. జీవన విధానం, పౌష్టికాహార లోపం, వ్యాధి నిరోధక శక్తి మందగించడం, ప్రమాదాల్లో గాయపడి రక్తస్రావం ఏర్పడినప్పుడు రక్తం కొరత ఏర్పడుతుందన్నారు. ఆ లోటును పూడ్చేందుకు ఒకేఒక్క అవకాశం రక్తం ఎక్కించడం అన్నారు. కార్యక్రమంలో సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని ఉద్దానం యువజన జెఎసి అధ్యక్షులు డాక్టర్ పూడి కిరణ్‌కుమార్ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. రత్తకన్నకు వెళ్లేదారిలోని రైల్వే ఉత్తర క్యాబిన్ వద్ద వంతెన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అండర్ పాస్ వే నిర్మాణాన్నికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్దానంలో కోకోనెట్ పార్కు నిర్మించాలని విజ్ఞప్తి, వంశధార నదీ జలాలు బహుదా నది వరకు నీళ్లు మళ్లించి రైతులను ఆదుకోవాలన్నారు. కవిటిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కవిటి–కొత్తూరు నుండి జగతి బావన వీధి వరకు సిసి రోడ్డు నిర్మించాలని కోరారు. కవిటి ప్రభుత్వాసుపత్రిలో కిడ్నీ వ్యాధిగస్తుల కోసం ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌లో బెడ్ల స్థాయి పెంచాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న కిరణ్‌కుమార్

శివాజీకి సన్మానం

ప్రజాశక్తి- పలాస



స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి గౌతు శివాజీని టిడిపి నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. శివాజీ అమెరికా పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసుకొని వచ్చిన సందర్భంగా టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, దడియాల నర్సింహులు, నాబెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఔషధ మొక్కలతో ప్రయోజనాలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఔషధ మొక్కలు నాటడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని పతంజలి యోగా గురువు కె.సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని బాహుదా నది పరివాహక ప్రాంతంలో ఉన్న పతంజలి యోగ ఆశ్రమంలో ఔషధ మొక్కలను సోమవారం నాటారు. మొక్కలతో పర్యావరణాన్ని కాపాడుకోవచ్చున్నారు. కార్యక్రమంలో యోగా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గోగునారతో విలువాధారిత ఉత్పత్తులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

గోగునారతో విలువాదారిత ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా యువతీ, యువకులకు ఉపాధి చేకూరుతుందని వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ జి. చిట్టిబాబు అన్నారు. సోమవారం కృషి విజ్ఞాన కేంద్రంలో గోగునారతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలికి వేసుకునే చెప్పుల నుంచి తలకు వేసుకునే టోపీ వరకు అనేక రకాల గృహోపకరణాలు తయారు చేసుకోవచ్చని, వీటికి మార్కెట్లో మంచి ఆదరణ ఉందన్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా గోగు, జనపనారతో తయారు చేసిన అనేక రకాల ఉత్పత్తులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. జూట్ బ్యాగులు తయారు చేసే విధానం, చేతి ఉత్పత్తుల తయారీపై ప్రత్యేకంగా మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాస్త్రవేత్త డాక్టర్ బి.స్వాతి తెలిపారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, శాస్త్రవేత్తలు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జ్యోతి బసు, ఎన్‌జిఒ ప్రతినిధులు ప్రకాష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిట్టిబాబు

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి- రణస్థలం

వాతావరణ మార్పుల వలన సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రాణికోటిని కాపాడాలంటే ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని హరిత సొసైటీ వ్యవస్థాపకులు, ఉపాధ్యాయులు ఆర్.హరిబాబు అన్నారు. సోమవారం బాతువకు చెందిన హరిత సొసైటీ సభ్యులు కలిశెట్టి సూర్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో స్థానిక పైడిభీమవరం శ్రీ షిర్డీసాయి ఆలయ ప్రాంగణంలో కొబ్బరి మొక్కలు నాటారు. పుట్టినరోజున కేకులు కట్ చేయడం, కొవ్వొత్తులు ఆర్పడం పాశ్చాత్య సంస్కృతని, దీనికి భిన్నంగా పర్యావరణ పరిరక్షణ వ్యక్తిగత బాధ్యతగా గ్రహించి మొక్కలు నాటే కార్యక్రమానికి ముందుకు వచ్చి పలువురకు ఆదర్శంగా నిలిచిన సత్యనారాయణను అభినందించారు. కార్యక్రమంలో హరిత సొసైటీ కార్యదర్శి పి.తవిటి నాయుడు, కార్యకర్తలు వై.లహరి, ఎం.వి రత్నాకర్, కె.శ్రీనువాస్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న హరిత సొసైటీ సభ్యులు



ఆర్థికసాయాన్ని అందజేస్తున్న వెంకటరమణ

మహిళకు ఆర్థికసాయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

గొంతు కేన్సర్‌తో బాధపడుతున్న సత్యవతికి ఆంధ్రప్రదేశ్ కళింగ సంక్షేమ సేవా సంఘం అండగా నిలిచింది. ఆమె కష్టాన్ని తెలుసుకున్న రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ చొరవతో రూ.30 వేలు నగదుతో పాటు రూ.5వేల విలువగల పౌష్టికాహార కిట్టు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ చిన్నతనం నుంచి స్టేజ్ ఆర్టిస్ట్‌గా అనేక ప్రదర్శనలు ఇచ్చిన పైడి సత్యవతి ప్రస్తుతం అనారోగ్యం పాలై అస్వస్థతకు గురైనట్టు తెలిసిందని, అది విన్న వెంటనే సాయపడాలన్న లక్ష్యంతో మిత్రుల సహకారంతో ఆమెకు అండగా నిలుస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపతిరావు సత్యనారాయణ, చింతాడ వరాహ కృష్ణ, పొందూరు ఉమామహేశ్వరరావు, జిల్లా యూత్ అధ్యక్షులు పప్పల వేణు మాధవ్, నారాయణరావు, రమేష్ పాల్గొన్నారు.



సత్కారం పొందిన కళాకారులు

కళల కాణాచి కవిటి

ప్రజాశక్తి- కవిటి

కళలకు ఎల్లలు లేవని, కళలకు పుట్టినిల్లైన మండలంలోని కళల కాణాచి అని ఇచ్ఛాపురం ఎంపిపి బోర పుష్ప, సంగీత, జానపద కళాకారుడు తిప్పన ధనుంజయరెడ్డి అన్నారు. మండలంలోని కపాసుకుద్దిలో ఇచ్ఛాపురం, ఒడిశా ప్రాంత కళాకారులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ కళాకారులైన చలపరాయి ఏకాంబరం, కరగాన ఏకాంబరం మాట్లాడుతూ ఎంతోమంది కళాకారులను ఆదరించిన ఘనత కవిటి మండలానికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జి.లక్ష్మణమూర్తి, ఎరుక నాయుడు, మోహనరావు మాస్టర్, మార్పు నారాయణరావు, ఎన్.రంగయ్య, పి.రాజారెడ్డి, కె.లోహిదాస్, కూర్మారావు, బోర రామారావు, పి.కృష్ణారావు, శంకర్, నిరంజన్ దాసులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కె.మోహనరావు, సారంగి త్రినాథ్‌రెడ్డి, రంగాల జానకరావు, తనుజ, కాయభీమ సేన్, తోట ధర్మరాజు, రామారావు, చిట్టిబాబు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో జనసేన పాత్ర కీలకం

ప్రజాశక్తి- ఆమదాలవలస

రాష్ట్రంలో ఐదేళ్ల వైసిపి పాలనతో అభివృద్ధి కుంటుపడి అప్పులు ఊబిలో చిక్కుకున్న రాష్ట్రాన్ని ఆదుకోవడంలో జనసేన కీలక పాత్ర పోషిస్తుందని ఉమ్మడి జిల్లా జనసేన ఉపాధ్యక్షులు పాత్రుని పాపారావు అన్నారు. ప్రస్తుతం జిల్లాలో నిర్వహిస్తున్న జనసేన సభ్యత్వాల కార్యక్రమాన్ని ఆయన సోమవారం మండలంలోని కొర్లకోటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రాభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. పవన్ కల్యాణ్‌కు అండగా ఎక్కువ సభ్యత్వాలను నమోదు చేయించాలన్నారు. సభ్యత నమోదు కార్యక్రమంలో పి.నరసింగరావు, జనసేన నాయకులు పేడాడ అప్పల నాయుడు, ప్రసాదరావు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదులో పాల్గొన్న పాపారావు

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్



మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న స్వాతి

గార మండలంలోని పలు కుటుంబాలను శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు జి.స్వాతి శంకర్ సోమవారం పరామర్శించారు. ఇటీవల మరణించిన చిన్నపల్లి పేటలో బెవర పాపారావు కుటుంబాన్ని, కళింగపట్నంలో సకల భక్తుల సుందరమ్మ కుటుంబాన్ని, పట్నాన ఎల్లాజీరావు మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

ప్రజాశక్తి - రణస్థలం రూరల్

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, స్త్రీ శిశు సంక్షేమశాఖ, విద్యాశాఖ సంయుక్తంగా మాదక ద్రవ్యాల నిర్మూలనతో విద్యార్థుల బంగారు భవిత పేరిట మండలంలోని కొండములగాం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు భవిష్యత్‌ను అందిపుచ్చుకునేందుకు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలని సూచించారు. నేటి యువత మత్తు పదార్థాలు సేవించడం వల్ల సమాజంతో పాటు కుటుంబ సభ్యుల నిరాదరణకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మాదకద్రవ్యాల వాడకంతో మూత్రపిండాలు పాడైపోవడం, టిబి, పలురకాల కేన్సర్లకు గురై అనారోగ్యం పాలవుతారన్నారు. బాల్యం నుంచే మాదక ద్రవ్యాలను దూరం చేసేందుకు ప్రతి పాఠశాల, గ్రామాలు, మండలాలు, పట్టణాల్లో అవగాహనా కార్యక్రమాలు, సదస్సులు, సమావేశాలు ఏర్పాటు చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

అవగాహనా కార్యక్రమాలు విస్తృతం

జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.వి రమణ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు, ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా జిల్లావ్యాప్తంగా ప్రచారాన్ని విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సిహెచ్.ఝాన్సీరామ్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు మాదక ద్రవ్యాల నియంత్రణలో పూర్తిస్థాయి తర్ఫీదునిస్తూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు అజ్జాడ త్రినాథరావు, బి.లావణ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధరరావు, జిసిడిఒ నీరజ, ఎసిడిపిఒ ఎం.సుగుణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం